32)నాట/హిందోళ

ప|| అన్నిటా జాణ వౌదువు ఓభళేశ్వర| యెన్ని చూచుకొంటేను ఇట్టుండు మోహాము ||

చ|| మరు గొండలపైన నుండి మగువ బాయగ లేక| కోరివచ్చితి విందిర గుడిలోనికి|
ఆరితేరిన దేవుడ వగ్గళ్ళురుకుదురా| యేరీతి వారికైనా నిట్టుండు మోహాము ||

చ|| నడుమను భవనాశినిది వారుచుండగాను| కడు దాటి వచ్చితివి కాంతయింటికి|
వడి బారగానేరీది వత్తురా సాహసమున| యెడయ కెవ్వరికైనా నిట్టుండు మోహాము ||